www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 జులై 2024

5

కాకినాడ

తైక్వాండోలో దేవీనాథ్‌కు కాంస్యం

ప్రజాశక్తి - గండేపల్లి

కాకినాడలో ఆదివారం నిర్వహించిన 30వ ఇంటర్ క్లబ్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలో సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తొగరు శ్రీనివాస్ కుమారుడు చి.షణ్ముఖ్ దేవీనాథ్ కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి కాంస్య పతకం విజేత షణ్ముఖ్‌ను అభినందించారు. తన కుమారుడిని ప్రోత్సహిస్తున్న శ్రీనివాస్‌ను డీన్‌లు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌లు, గ్రంథాలయ అధికారి కె.అశోక్‌కుమార్, జాతీయ పర్యావరణ మిత్ర టి. గంగాధర్, ఆదిత్య సిబ్బంది అభినందించారు.

ఉగ్ర గోదారి

- భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరిక
- కాటన్ బ్యారేజీ వద్ద మరింత ఉధృతం
- లంకలను తాకిన గోదావరి ప్రవాహం
- అధికారుల అప్రమత్తం ముంపు ప్రాంతాల్లో పర్యటన

గోదావరి కాటన్ బ్యారేజీ వద్ద వరద

గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గంట గంటకూ ప్రవాహాన్ని పెంచుకుంటూ తీరప్రాంత వాసులకు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. లంకగ్రామాలను చుట్టుముడుతూ బెంబేలెత్తిస్తోంది. ఇప్పటికే పలు లంకలను ముంచెత్తింది. భద్రాచలం వద్ద 24 గంటలు కాకుండానే రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ఇదే ఉధృతి కొనసాగుతోంది. ఇక్కడ కూడా రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి ప్రవాహం చేరుకుంది. సోమవారం రాత్రికి భద్రాచలం వద్ద 50.10 అడుగుల నీటిమట్టం ఉండగా ధవళేశ్వరం వద్ద 13.50 అడుగులకు చేరుకుంది.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎగువన కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద సోమవారం నాటికి 50.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. మధ్యాహ్నం 2 గంటలకే 48 అడుగులకు నీటిమట్టం చేరుకోవడంతో అధికారులు 2వ ప్రమాద హెచ్చరికన జారీ చేశారు. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద బ్యారేజీ వద్ద 13.50 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. సోమవారం అర్ధరాత్రికి 2వ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవాహం ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. బ్యారేజీకి చెందిన 175 గేట్లను పైకి లేపి 12,51,907 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

లంకలను తాకిన వరద

వరద ఉధృతి పెరగడంతో లంక గ్రామాల ప్రజలు భయంగుప్పెట్లో జీవిస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 12 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంలో గోదావరి వరద లంకలను తాకింది. ఇప్పటికే బ్యారేజీ ఎగువన ఉన్న సీతానగరం మండలంలో బొబ్బిల్లంక, ములకల్లంక, రాజమండ్రిలోని గోదావరి పాయల మధ్య ఉన్న బ్రిడ్జిలంకలకు రాకపోకలు స్తంభించాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలో కనకాయిలంక కాజ్‌వే, అయినవిల్లి మండలంలో ఎదురుబిడిం కాజ్‌వేల పైనుంచి అడుగు ఎత్తులో వరదనీరు ప్రవహిస్తుంది. పల్లపులంక, అయినవిల్లిలంక, శానిపల్లిలంక, పొట్టిలంక, ఆలమూరు మండలంలో బడుగువానిలంకల్లోకి వరదనీరు చేరింది.

180 మంది పునరావాస కేంద్రాలకు తరలింపు

రాజమండ్రిలోని బ్రిడ్జి లంక, ఎదుర్లమ్మ లంక, కేతావారి లంక గ్రామాల నుంచి 180 మందిని 130 బోట్లలో రాజమండ్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. నగరంలో చందా సత్రంలో 120 మందికి, ఆల్కన్ గార్డెన్ మున్సిపల్ కళ్యాణ మండపంలో 60 మందికి పునరావాసం కల్పించారు. పునరావాస కేంద్రంలో అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

రామచంద్రపురం నియోజకవర్గంలోని కోటిపల్లి రేవులో వరద ఉధృతికి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో పడవలు, లాంచీలు ఒడ్డుకు చేరాయి. కోటిపల్లి రేవు వద్ద ఏటి గట్టును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. రామచంద్రపురం ఆర్‌డిఒ సుధాసాగర్, కె.గంగవరం తహశీల్దార్ రవీంద్రనాథ్ ఏటుగటును పరిశీలించారు. కోటిపల్లిలో మత్స్యకార కాలనీలను అప్రమత్తం చేశారు.

ఇసుక బస్తాలతో రక్షణ చర్యలు

గోదావరికి వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో కె.గంగవరం మండలంలోని కోటిపల్లి నుంచి సుందరపల్లి, కూళ్ల ఏటుగట్టులో బలహీన ప్రాంతాలను గుర్తించి సోమవారం ఇసుక బస్తాలు వేశారు. సుందరపల్లి, కూళ్ల మధ్య కుమ్మరసవరం వద్ద ఏటి గట్టు వద్ద తహశీల్దార్ రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు, డిఇ కె.సుబ్బారావు, ఎఇ రెహ్మాన్, విఆర్ఒ కృష్ణసాయి పర్యవేక్షణలో ఇసుక బస్తాలను వేశారు.

ఆత్రేయపురం మండలంలో లంకలను వరద నీరు తాకింది. పచ్చగడ్డి లంకలు మునిగిపోవడంతో పశువులకు పసు గ్రాసం కరువైంది. వరదతో తహశీల్దార్ ఎం.వెంకటరామయ్య అధికారులను అప్రమత్తం చేశారు. పిచ్చికలంక, వాడపల్లిలంక ప్రజలను సురక్షిత పాంతానికి తరలిస్తామన్నారు.

బ్రిడ్జిలంక వాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న సిబ్బంది

అయినవిల్లిలోని ఎదురుబిడిం కాజ్‌వేపైకి చేరిన వరద నీరు

సుందరపల్లి, కోటిపల్లి ఏటిగట్టుపై వేసిన ఇసుక బస్తాలు

ఏలేరుకు భారీగా వరద నీరు

ఏలేశ్వరం : ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. సోమవారం 18,515 క్యూసెక్కుల నీరు వచ్చి చేరటంతో రిజర్వాయర్ నీటితో నిండు కుండలా మారింది. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లు కాగా ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.60 మీటర్ల నీటి నిల్వలు ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఎడమ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, తిమ్మరాజు చెరువుకు 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నిండుకుండలా తాండవ

కోటనందూరు : నాలుగు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు పడడంతో తాండవ రిజర్వాయర్ నీటితో నిండుకుండలా మారింది. చెరువుల్లోకి పంట కాలవల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 365.01అడుగులు నీరు నిల్వ ఉందని తాండవ డిఇ పి.అనురాధ తెలిపారు. నాలుగు రోజులు పాటు కురుస్తున్న వర్షాల వల్ల తాండవలోకే 4.3 అడుగులు నీరు వచ్చి చేరిందని తెలిపారు.

డిపిఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డిపిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు, నగర అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ నగరంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ తరగతులు జరుగుతున్నాయని అన్నారు. సమయానికి మించి క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల ఆవరణలో యాజమాన్యం అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తున్నదని తెలిపారు నారాయణ జూనియర్ కళాశాల భవనాలకు అత్యవసర మార్గం లేదన్నారు. గుడారి గుంటలోని నారాయణ జూనియర్ కళాశాలకు ఏర్పాటుకు అనుమతి తీసుకునేందుకు కనీసం దరఖాస్తు చేయలేదన్నారు. అనుమతి లేకుండా పాడుబడ్డ భవనానికి రంగులు వేసి కళాశాలను నిర్వహిస్తుందని వివరించారు. తక్షణమే కళాశాలపై విచారణ చేసికళాశాల యొక్క గుర్తింపును రద్దు చేయాని డిమాండ్ చేశారు.

అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ, పిఠాపురం

పిఠాపురంలో అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతీ అర్జీకి సంతృప్తికరమైన రీతిలో పరిష్కారం చూపాలిన కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, నివేసన స్థలాలు, భూ రికార్డుల ఆన్‌లైన్, మురికి కాలువల్లో పూడిక తొలగింపు, తదితర అంశాలకు సంబంధించి 221 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అర్జీలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షిస్తామన్నారు. సోమవారం నుంచి జిల్లాలో ప్రారంభం అయిన స్వచ్ఛతా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్, కూడా విసి కృష్ణమూర్తి, డిపిఒ కె.భారతిసౌజన్య, సిపిఒ పి.త్రినాథ్, గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే పిఠాపురంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 506 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలతో ప్రతీ రెండు వారాలకోసారి పిఠాపురం నియోజకవర్గంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసరావు, డిఎల్‌డిఒలు పి.నారాయణ మూర్తి, ప్రసాదరావు, పిఠాపురం, గొల్లప్రోలు కమిషనర్లు ఎన్.కనకరావు, టి.రవికుమార్, తహశీల్దార్లు కె.లక్ష్మి, ఎం.ఉదయభాస్కరరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఇబ్బందులు

తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రాంగణం అంత వర్షం నీటితో చిత్తడి చిత్తడిగా మారడంతో అర్జీదారులు ఇక్కట్లు తప్పలేదు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు కనీసం కూర్చునేందుకు జాగా లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి: సిపిఎం

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరేట్ పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం బృందం

అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఎం నగర కమిటీ బృందం ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె.సత్తిరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంపుదల చేసి అమలు చేయడాన్ని అభినందించారు. అనేక మంది అర్హులు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. పెన్షన్‌దారు మృతి చెందితే వారి కుటుంబంలో అర్హులకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలన్నారు. అలాగే ఇంద్రపాలెం పంచాయతీకి 2006 -11 కాలంలో నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు ద్వారా ఇచ్చిన రూ.5 లక్షల గ్రాంట్‌ను సద్వినియోగం చేయాలని మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు డిపిఒ సౌజన్యను కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, అనపర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రాక్ కార్మికులు టోకెన్ సమ్మెకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - సామర్లకోట

వర్షంలో ధర్నా చేస్తున్న కార్మికులు

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలనే డిమాండ్‌తో రాక్ కార్మికులందరూ టోకెన్ సమ్మెకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. రాక్ పరిశ్రమ ఎదుట తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసన సోమవారం వర్షంలోనూ కొనసాగింది. 24 మంది కార్మికులతోపాటు మరో 40 మంది ఆంధ్రా కార్మికులను తొలగించడానికి రాక్ యాజమాన్యం రంగం సిద్ధం చేసిందని, దీనిని నిలువరించాలంటే కార్మికులందరూ టోకెన్ సమ్మెకు సిద్ధపడాలని ఈ సందర్భంగా క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ఇప్పటికే యాజమాన్యం వేదింపులతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు, అర్జున్‌రావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

800 ఎకరాల్లో పంట ముంపు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

తాళ్లరేవు మండలంలో మునిగిన పంటలు

తుపాను ప్రభావంతో కురిసన వర్షాలతో మండల పరిధిలో సుమారు 800 ఎకరాల్లో వరి సాగు నీటి పాలు అయింది. మండలంలో ఇప్పటి వరకూ సుమారు 6 వేల ఎకరాల్లో వరి సాగు జరిగింది. మండలంలోని లచ్చిపాలెం, పి.మల్లవరం, గ్రాంటు, పోలేకుర్రు, చొల్లంగి ప్రాంతాల్లో వరి పంటలు ఎక్కువగా నీట మునిగాయని మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న నారుమళ్ళ స్థానంలో మళ్లీ విత్తనాలు వేయడానికి ప్రభుత్వం 80 శాతం రాయితీపై విత్తనాలను అందుబాటులో ఉంచిందన్నారు. రైతాంగం కోరిక మేరకు ఎంటియు 7029 స్వర్ణ రకాన్ని అందుబాటులోకి తీసుకు రానుందని అన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రాయితీపై విత్తనాల సరఫరా

ప్రజాశక్తి - కాజులూరు, సామర్లకోట, తాళ్లరేవు, కరప

కాజులూరులో కుళ్లిపోయిన నారును పరిశీలిస్తున్న జెడి

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో వరినారును నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ తెలపారు. సోమవారం కాజులూరు, కరప, తాళ్లరేవు మండలాల్లోని ముంపునకు గురియైన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్ష హెక్టార్లలో నాట్లు వేయవలసి ఉండగా ఇప్పటివరకు 25వేల హెక్టార్లలో నాట్లు వేయడం జరిగిందన్నారు. గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రెయిన్ల వెంబడి ఉన్న సుమారు 2,700 హెక్టార్లలో పంట మునిగిపోయిందన్నారు. పంట చేలల్లో ఉన్న నీరు డ్రెయిన్ల ద్వారా త్వరితగతిన తొలగించేందుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులకు కావలసిన విత్తనాలను రాయితీపై అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనలో కరప ఎడిఎ బాబూరావు, మండల వ్యవసాయ అధికారి అశోక్, సచివాలయ సిబ్బంది, రైతులు భూపతిరాజు సుబ్బరాజు, భూపతిరాజు రామచంద్రరాజు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలంలోని అచ్చంపేట, గొంచాల, వేట్లపాలెం గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలును వ్యవసాయ శాఖ ఎడిఎ రత్న ప్రశాంతి పర్యటించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ దశలలో ఉన్న పంట ముంపునకు గురైయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ.సత్య, ఎఇఒ ఎం.వెంకటసతీష్, విఎఎలు, రైతులు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలం కొత్తలంకలో ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ పర్యటించారు. వరదలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున గర్భిణులు, వృద్ధులు, దీర్ఘఖాలిక వ్యాధిగ్రస్తులు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. పశువులకు అవసరమైన దానాను సిద్ధం చేసుకోవాలని, ఆహారం, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు, ప్రజలను తరలించేందుకు పడవలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని 23 పంచాయితీల పరిధిలో ప్రజారోగ్యం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిడిఒ జి.ఉషారాణి ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 23న కలెక్టర్ పెద్దాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారని అన్నారు. కావున అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అందుబాటులో ఉండని ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో కార్యాలయం ఎఒ సత్యనారాయణమూర్తి, ఎంఇఒలు శర్మ, చౌదరి, హౌసింగ్ ఎఇ సుబ్రహ్మణ్యం, ఎపిఒ ప్రభాకరరావు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



పరిసరాల శుభ్రతపై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

జిల్లాలో సోమవారం స్వచ్ఛత వారోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు మండలాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

కాకినాడ ప్రతి పౌరుడు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్ కోరారు. సోమవారం నగరంలో అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛత వారోత్సవాల్లో సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కాకినాడ పట్టణాన్ని తీర్చినందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎడిసి సీహెచ్ నాగనరసింహరావు, ఎస్ఇ పి.సత్యకుమారి, ఎంహెచ్ఒ డాక్టర్ డి.పృథ్వీ చరణ్, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి కె.శివకుమార్, పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బివి.తిరుపాణ్యం పాల్గొన్నారు. **తాళ్లరేవు** పరిసరాల పరిశుభ్రతపై సోమవారం స్థానిక పంచాయతీలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ నుంచి మార్కెట్ సెంటర్ వరకు ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకుల ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వేణుగోపాల్, ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని హుస్సేన్‌పురం, వేట్లపాలెం, గోంచాల, పెద్ద బ్రహ్మదేవం తదితర గ్రామాలో స్వచ్ఛత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణసత్యరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిపి ఆకునూరి సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు తోటకూర శ్రీను పాల్గొన్నారు. **పిఠాపురం:** మున్సిపల్ కార్యాలయం నుంచి ఉప్పాడ బస్టాండు వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.కనకరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు, అధికారులు, సచివాలయ, శానిటేషన్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణంలో స్వచ్ఛత వారోత్సవ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కెవి.పద్మావతి మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గురజనాపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సర్పంచ్ ఎ.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని, ఎంపిటిసి సభ్యురాలు వై.వీరవేణి, హెచ్ఎం ఎ.సాయిమోహన్, స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని నీలాద్రిపేటలో పంచాయతీ కార్యదర్శి తరంగణి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ హనుమంతరావు, ఇఒపిఆర్‌డి విఎస్ఎన్.మూర్తి, సర్పంచ్ మల్లంపాక సురేష్ పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ కొత్తపల్లిలో ఎంపిడిఒ ఎంవి.నారాయణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భాస్కర్‌రావు, వాకతిప్ప సర్పంచ్ పాలాని దొరబాబు, ఉప సర్పంచ్ మల్లిబాబు ఉప్పాడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక నగర పంచాయతీలో స్వచ్ఛత వారోత్సవ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.శివప్రసాద్, మేనేజర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

రాజీవ్ బీచ్ మార్గంలోకి చేరిన వరద నీరు

రాజీవ్ బీచ్ మార్గంలోకి వరదనీరు

ప్రజాశక్తి - యానాం

గోదావరి ఉప్పొంగడంతో స్థానిక రాజీవ్ బీచ్ మార్గంలోకి వరద నీరు ప్రవేశించింది. గోదావరి ప్రవాహం మరింతగా పెరిగే అవకాశం ఉందన్న అంచనాతో స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాలైన ఫెర్రీ రోడ్డు, ఫ్రాన్స్‌తిప్ప, గురుకృష్ణాపురం తదితర ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్ఎఒ ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ చరవాణి ద్వారా సూచించారు. మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దన్నారు. గురుకృష్ణాపురంలోకి వరద నీరు చేరడంతో మోటార్ల సహాయంతో నీటిని తోడేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పక్కా చిన్న చిన్న కల్వర్టులను మూసేందుకు ఇసుక బస్తాలను సిద్ధం చేస్తున్నారు. ఆర్ ఎ ఒ మునిస్వామి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు.

ఢిల్లీకి పుదుచ్చేరి ఎంఎల్ఎలు

ప్రజాశక్తి - యానాం

తమ నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించకపోవడంపై పుదుచ్చేరి బిజెపి, స్వతంత్ర ఎంఎల్ఎలు అమితుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి రంగస్వామిపై ఎన్డిఎ కూటమి సిఎం ఎన్.రంగస్వామి, మంత్రుల తీరును ఢిల్లీలోనే తేల్చుకుంటామని కూటమి ఎంఎల్ఎ కళ్యాణసుందరం నేతృత్వంలో ఎంఎల్ఎలు జాన్‌కుమార్, రిచర్డ్, వెంకటేశన్, స్వతంత్ర ఎంఎల్ఎలు అంగాలన్, శివశంకరన్, గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కొన్ని రోజుల క్రితం ఢిల్లీ వెళ్లి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్ని కలిశారు. వారితో బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ నిర్మల్‌కుమార్ సురానా చర్చలు జరిపారు. ఆ చర్చలు మళ్లీ విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసేందుకు ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నట్లు ఎంఎల్ఎలు తెలిపారు. సన్నద్ధం అయ్యారు. భాజపా అసమ్మతి ఎమ్మెల్యేలు కలవనున్నారు.ఇందుకోసం సోమవారం ఢిల్లీ వెళ్లినట్లు తెలిపారు.

వరదపై ఆర్ఎఒ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

గౌతమి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలకు వరద ముంపు పొంచివుండటంతో ఆర్ఎఒ మునిస్వామి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సోమవారం స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ వరదలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఆరోగ్య, అగ్నిమాపక, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు

ప్రజాశక్తి - యానాం

వరద ప్రభావిత ప్రాంతాలైన ఫెర్రీ రోడ్డు, బాలయోగి కాలనీ, కోన వెంకటరత్నం నగర్ తదితర ప్రాంతాల్లో ఆర్గనైజర్ బడుగు శశికళ ఆధ్వర్యంలో సోమవారం ఎఎన్ఎం సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలను సేకరించి, వైద్య సేవలు అందించారు. డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలకుండా పారాసెట్మాల్, ఒఆర్ఎస్ పౌడర్, ఇతర మందులను అందిస్తున్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పంట మునిగి పోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. సోమ వారం మండలంలోని గ్రామంలో మునిగిన వ్యవ సాయ పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది రైతులు నష్టపో యారన్నారు. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.15 వేల నుంచి రూ. 20 వేల వరకూ పెట్టుబడి పెట్టారని, ప్రభుత్వం ఇస్తానన్న రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని ఇప్పటికే కలెక్టర్, వ్యవసాయ శాఖ జెడిలకు వినతి పత్రాలను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కె.రామకృష్ణ, ఎం.శ్రీను, గంజా శ్రీను, పి. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు పంపా జలాలు విడుదల

నీటిని విడుదల చేస్తున్న టిడిపి నాయకులు, అధికారులు

ప్రజాశక్తి - అన్నవరం

ఖరీఫ్ సాగుకు అవస రమైన నీటిని ఇరిగేషన్ అధికారులు పంపా రిజర్వాయర్ నుంచి సోమ వారం విడుదల చేశారు. ప్రత్తి పాడు, తుని నియోజకవర్గ టిడిపి నాయకులు పర్వత సురేష్, యన మల రాజేష్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారి సురేష్ స్విచ్ ఆన్ చేసి తొలిరోజు 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంపా నీటిమట్టం 96 అడుగులకు చేరడంతో ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. పంపా రిజర్వాయర్‌లోకి వచ్చే నీటిని ఆధారంగా చేసుకుని ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని డిప్యూటీ ఇంజనీర్ సురేష్ 'ప్రజాశక్తి'కి తెలిపారు.

28న ఎంపీ, మంత్రి, ఎంఎల్ఎలకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 28న ఎంపీ గంటి హరీష్‌మాధుర్, మంత్రి వాసంశెట్టి సుభాస్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజులకు టిడిపి శెట్టిబలిజ విభాగం ఆధ్వర్యంలో సత్కారం చేయనున్నట్లు మండల టిడిపి కార్యదర్శి కట్ట త్రిమూర్తులు తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులతో చర్చించినట్లు తెలిపారు. 28వ తేదీన తాళరేవు సూర్య భాస్కర కళ్యాణ మండపంలో ఈ సత్కార కార్యక్రమం జరుగుతుందన్నారు.

శ్రమదానం చేసిన పోలీసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పోలవరం కాలువ వంతెనపై పోలీసులు శ్రమదానం చేపట్టారు. గత కొన్నెలుగా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో పెద్దపెద్ద రంధ్రాలు పడ్డాయి. దీంతో ఆ వంతెనపై ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సోమవారం ఆ రంధ్రాలకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. పలువురు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఆదిత్యలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులకు ఎక్సెల్ స్కిల్స్ ఫర్ డేటా అనలిటిక్స్ అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుగుణ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక విభాగధిపతి సుభాష్ తేజ్ సారథ్యంలో డేటా ఎనాలిసిస్, డేటా లోడింగ్, డేటా విజ్వలిజషన్ వంటి అంశాలపై వివరించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో విభాగాధిపతి గోవర్ధన్‌రెడ్డి, చార్టర్ కౌన్సిలర్ నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు బోధనోపకరణాలు దోహదం

ప్రజాశక్తి - సామర్లకోట

సృజనాత్మకతకు బోధనోపకరణాలు దోహదం చేస్తాయని ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక బచ్చుఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శన ఆకట్టు కున్నాయి. హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన టిఎల్ఎం ప్రదర్శనలో విద్యార్థులు తమ ప్రతిభ చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విలువలను ప్రభావితం చేసిన 'హరిచంద్ర'

ప్రజాశక్తి - పెద్దాపురం

హరిచంద్ర నాటకం అనేక తరాల ప్రజలపై మానవ విలువలను ప్రభావితం చేసిందని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. సోమవారం స్థానిక వెలమ కమ్యూనిటీ హాలులో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు అధ్యక్షతన సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణ బాబు రచించిన 'తెలుగులో హరిచంద్ర నాటకాలు - తులనాత్మక పరిశీలన' పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక తరాలపాటు ఈ నాటకం మానవ విలువలపై బలమైన ముద్ర వేసిందన్నారు. ఈ గ్రంథాన్ని ప్రముఖ సాహితీవేత్త మధునాపంతుల సత్యనారాయణ ఆవిష్కరించారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ పెద్దాపురం పట్టణంలో జ్యోశ్యుల కృష్ణబాబు ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమాలు విరివిగా జరగటం అభినందనీయమన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి మాట్లాడుతూ తాను మహారాణి కళాశాలలో కృష్ణబాబు శిష్యుడనని, ఆయన ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. పేపకాయల ప్రసాద్ సిద్ధాంత గ్రంథంలోని సారాంశాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు మాట్లాడారు. గ్రంథ రచయిత కృష్ణబాబును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు గీతానలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహారాణి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఆర్.ప్రభాకరరావు, సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ,పెద్దాపురం చరిత్ర పరిశోధకులు వంగలపూడి శివకృష్ణ, ఉప్పుటి రవి పాల్గొన్నారు.

బోధనా సామగ్రి కీలకం

ప్రజాశక్తి - కాజులూరు

పాఠశాలలో విద్యార్థులకు బోధించే బోధన సామాగ్రి విద్యార్థులకు కీలకమని ఎంఇఒ పి.జాన్ అన్నారు. శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కాజులూరు, కుయ్యేరు పాఠశాలలో బోధన సామాగ్రి ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు బోధన సామాగ్రి కీలకమణి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు చంటిబాబు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులో వాస్తవం లేదు

ప్రజాశక్తి - కరప

తమ తల్లీదండ్రులకు ఇష్టం లేని వివాహాన్ని చేసుకోవడంతో తమపై కరప స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయించారని, ఇందులో ఎంతమాత్రం వాస్తవం లేదని కెవివి.లక్ష్మి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. మండలంలోని కొంగుడు గ్రామానికి చెందిన తన తల్లీదండ్రులకు రెండో సంతానంగా జన్మించానని తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంకులో రుణ విభాగంలో పనిచేసే సమయంలో బ్యాంకులో పనిచేసే పట్నాల బాలకృష్ణతో పరిచయం ఏర్పడి తామిద్దరం వివాహం చేసుకోవాలని తన తల్లీదండ్రులకు తెలియచేసినట్లు తెలిపింది. తమ తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో తాను రాజమ హేంద్రవరంలోని ఒక దేవాలయంలో వివాహం చేసు కున్నామని తహశీల్దార్‌కు వివరించిం ది. ఆ వివాహం ఇష్టం లేని తమ తల్లీదండ్రులు తమ కుమార్తె కన్పించడం లేదని కాకినాడ జెకెసిలో కేసు పెట్టారని, ఈ కేసులో ఎంతమాత్రం వాస్తవం లేదని, విచారణ చేసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరింది.

ప్రజలకు డస్ట్ బిన్ల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పి.వేమవరం గ్రామంలో డస్ట్ బిన్ల పంపిణీ జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ముసిరెడ్డి రాంబాబు చేతులమీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో వచ్చిన చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇంటికి వచ్చే పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలను పలువురు కలెక్టర్‌కు విన్నవించారు. పిఠాపురం పురపాలక సంఘంలో ఇటీవల కాలంలో ఆప్కాస్‌లో నియమించిన నియామకాలపై విచారణ చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. అలాగే స్థానిక 2, 3, 4 వార్డుల్లో నెలకున్న సమస్యలు పరిష్కరించాలని వార్డు సమస్యల పోరాట కమిటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ కరణం విశ్వనాథం మాట్లాడుతూ వార్డులో రియల్ ఎస్టేట్ పేరుతో పంట పొలాలను మూసివేశారన్నారు. దాంతో మురికి నీరు వార్డులోనే నిలిచిపోతుందన్నారు. కమిటీ నాయకులు చంద్రరావు, కృష్ణ మూర్తి, రామారావు, రాంబాబు, వీరబాబు, వెంకటరమణ, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెండో బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సుస్థిరాభివద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా బాలల వికాస గ్రామం అంశంపై రెండో బ్యాచ్‌కు శిక్షణను సోమవారం ఇటిసి ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ ప్రారంభించారు. 11 ఈ శిక్షణకు 11 జిల్లాలకు చెందిన మెడికల్, ఐసిడిఎస్, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీదేవి, ఫ్యాకల్టీ సభ్యులు నీహారిక, ప్రసాద్, వెంకటేశ్వర్లు, పద్మజ, ఆంజనేయులు పాల్గొన్నారు.

కండి కాలువను పరిశీలించిన తుమ్మలపల్లి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని జడ్ రాగంపేట గ్రామంలోని కండి కాలువను జగ్గంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల బాధలను ఎంపి ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలు, ప్రసాద్, మణికంఠ పాల్గొన్నారు.

కూలిన ఇంటి వద్ద బాధిత కుటుంబం

రెండు ఇళ్లు నేలమట్టం

ప్రజాశక్తి - రౌతులపూడి

గత 4 రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని ఎన్‌వి నగరం గ్రామంలో రెండు ఇళ్లు నేలమట్టం అయ్యాయి. గ్రామానికి చెందిన గదుల అప్పారావు, ముచల బాబూరావుల ఇళ్లు కూలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన కొవ్వూరు 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. No. 218/2022

Between:
బండి చిట్టిబాబు, తండ్రి: సత్యం, హిందు, పురుషుడు, 52 సం॥లు, మద్దూరు గ్రామం, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
AND
గాదె నాగేశ్వరరావు, తండ్రి: వెంకటరత్నం, హిందు, పురుషుడు, 46 సం॥లు, డో.నెం. 4-30, కానూరు గ్రామం, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా, (గతంలో ప॥గో॥జిల్లా)

ప్రకటన

పై నెంబరు గల దావాలో వాదికి, ప్రతివాది వ్రాసి యిచ్చిన ది. 25-12-2020వ సం॥ తేదీన ప్రోనోట్ బాకీ నిమిత్తం పై కోర్టులో దావా వేసియున్నారు. దావాతో పాటుగా I.A. No. 516/2022 జప్తు నిమిత్తం కూడా పిటీషన్ వేసియున్నారు. పై దావాలో ప్రతివాదికు ఎన్నిసార్లు నోటీసులు మరియు సమన్లు పంపించుచున్న ఉద్దేశపూర్వకంగా తీసుకొనుట లేదు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-07-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా తెలియజేయడమైనది. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.యన్.వి.సూర్యప్రకాష్
అడ్వకేట్, నిడదవోలు, తూ॥గో॥జిల్లా
సెల్: 939122334

నవోదయలో విద్యా వారం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయలో సోమవారం విద్యా వారం కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య ప్రారంభించారు. మొదటి రోజు టీచర్లు బోధనోపకర ప్రదర్శన, 2వరోజు రీడింగ్, లెసనింగ్, స్పీకింగ్, రైటింగ్ స్కిల్స్‌పై అవగాహన, 3రోజు గేమ్స్‌పైనా రోజుకో అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. చివరి రోజు డిజిటల్ ఇన్ఫర్మేషన్‌పై అవగాహనతో ముగుస్తాదని రామకృష్ణయ్య తెలిపారు.

ఒడ్డుకు చేరిన పడవలు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ధవలేశ్వరం నుంచి దిగువకు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండంతో మత్స్యకారులు తమ పడవలను ఒడ్డుకు చేర్చారు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన నావలను అరటికాయలంక స్లూయిజ్ వద్ద లంగర్ వేశారు.

235 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

టేకి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం వాకతిప్ప పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 235 మందికి వైద్య సేవలందించారు. వాకతిప్ప పిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రాకేష్ చౌదరి మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు నేపథ్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రకమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, గ్రామ సర్పంచ్ కుక్కల నాగ మణి, కార్యదర్శి సత్తిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సమస్యలను విస్మరించిన వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గత వైసిపి ప్రభుత్వం రైతు సమస్యలను పూర్తిగా విస్మరించిందని తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ ఆరోపించారు. గోపవరంలో సోమవారం సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం మురుగు కాలువలను ఆధునికీకరించకపోవడం వల్ల ప్రస్తుతం ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. వర్షాలకు చేలల్లో ముంపు నీరు దిగక నారుమడులు మునిగి కుళ్ళిపోయి రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తయన్నారు. రైతులను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టాలని కోరారు.

సత్యవతి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు, నాయకులు

విజయ్‌కుమార్‌కు పలువురు పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మాతృవియోగంతో బాధపడుతున్న గోపవరానికి చెందిన వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్ ను సోమవారం పలువురు పరామర్శించారు. విజయ్ కుమార్ తల్లి సత్యవతి ఇటీవల మతి చెందారు. సత్యవతి చిత్రపటానికి జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్‌లు కుంచే బుల్లియ్య (బాబాయ్), యర్రంశెట్టి రామచంద్ర రావు, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, పెట్టా అప్పారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నాయకులు అయితాబత్తుల వెంకట కష్ణారావు, కుసుమే వెంకన్న, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, పెయ్యల రమణ,బడుగు శ్రీను తదితరులు ఉన్నారు.

సామాజిక బాధ్యతతో జీవించాలి

చల్లా వెంకట్రావు వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో జీవించడాన్ని అలవాటుగా చేసుకోవాలని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ చల్లా వెంకట్రావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అన్నారు. మండల కేంద్రంలోని సంగమం సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మాజీ జెవివి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్ అధ్యక్షతన సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. వెంకట్రావు చిత్రపటానికి డాక్టర్ రవికుమార్, మెహర్ ప్రసన్న, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రగతిశీల ప్రజాసంఘాల నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో పలు సామాజిక అంశాలపై సాహితీవేత్తలు కట్టా కృష్ణారావు, పెద్దింశెట్టి రామకృష్ణారావు మాట్లాడుతూ మానవ విలులను పెంపొందించే దిశగా అధ్యయనం చేయాలని, అందుకోసం స్టడీ సర్కిల్స్ దోహదపడతాయన్నారు. ప్రగతిశీల సంఘాల నిర్వాహకులు రాజేంద్ర, ప్రపంచీకరణ ప్రభావంతో సామాన్యుల ఆదాయ వ్యయాలు కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు మల్లికార్జునరావు, కృష్ణసాయి, జ్యోతిబసు, గండి స్వామి ప్రసాద్ మాట్లాడుతూ మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా మానసిక వికాసం, సమాజాభివద్ధి లక్ష్యంగా చదువును చూడాలన్నారు. విద్యార్థి సంఘ నాయకులు

వెంకట్రావు చిత్రపటం వద్ద వివిధ సంఘాల నాయకుల నివాళి

పవన్, రవి మాట్లాడుతూ లాభార్జన కోసం ఆహారాన్ని సైతం వ్యాపారంగా మార్చేస్తుండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమనేతలు మత్యుంజయరావు, కెవివి.సత్యనారాయణలు మాట్లాడుతూ తాత్కాలిక ప్రయోజనాలుకోసం సహజవనరులను ధ్వంసం చేయరాదన్నారు. నాయకులు లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ఉనికిలోకి వచ్చిన సహకార రంగాన్ని ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయన్నారు. సామాజిక కార్యకర్తలు లెనిన్ బాబు, గౌరవ్ మాట్లాడుతూ మహనీయులు పోరాటాలతో నిర్మితమైన మానవ సమాజాన్ని సామాజిక బాధ్యతతో పటిష్టపర్చుకోవాలన్నారు. ప్రేమానందం, శ్యామ్ తదితర ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు జివై.దాస్, ఎమ్.రాజ గోపాల్, ఎన్.చంద్రరావు, రఘు, సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగులు, వయో వృద్ధుల సహాయ సంస్థ, కోనసీమ జిల్లా విభాగం ద్వారా ప్రత్యక్షంగా రుణాలు మంజూరు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా జెసి, సంస్థ డైరెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జాతీయ దివ్యాంగ్ జన ఫైనాన్సు డెవలప్మెంట్ కార్పొరేషన్, న్యూఢిల్లీ ద్వారా రుణాలు ప్రత్యక్షంగా మంజూరు చేయుటకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వికలాంగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. నేషనల్ దివ్యాంగ్ జన ఫైనాన్సు డెవలప్మెంట్ కార్పొరేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే విభిన్న ప్రతిభా వంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ ద్వారా జిల్లాలో ఉన్న వికలాంగుల యొక్క సంక్షేమం లో భాగంగా వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందుటకు ప్రత్యక్షంగా రుణాలు మంజూరుకు ఈ దిగువ తెల్పిన వారు అర్హులన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసితులై 40 శాతం ఆపై వికలత్వం ఉన్న వికలాంగులు అర్హులన్నారు. అర్హులైన వికలాంగులు నిర్ణీత దరఖాస్తు (2 కాపీలు) డాక్యుమెంట్లు జత పరచి 31.08.2024 తేదీ లోపు జిల్లా మేనేజర్, విభిన్న ప్రతిభా వంతుల మరియు వయో వద్ధుల సహాయ సంస్థ, ప్రభుత్వ బదిర బాలుర వసతి గృహ ప్రాంగణం, సత్తెమ్మతల్లి గుడి వెనుక, డైరీ ఫారం సెంటర్, సాంబమూర్తి నగర్, కాకినాడ-1 నందు గల కార్యా లయమునకు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వైసిపికి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు భయపడిన ప్రజలు

ప్రజాశక్తి-కొత్తపేట

రాష్ట్రంలో వైసిపికి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ప్రభుత్వం భయపడడం కాదు, ప్రజలు భయపడ్డారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు విమర్శించారు. సోమవారం వారు మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్.జగన్ ఆ నిజాన్ని గ్రహించలేక కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని అన్నారు. కూటమి జూన్ 12న రాష్ట్రంలో అధికారం చేపట్టిందని అన్నారు. నేటికీ 40 రోజులు అవుతుంటే, 50 రోజులు పాలనలో ప్రభుత్వం విఫలమైందని, శాంతి భద్రతలు కుప్పకూలాయంటూ మాజీ సిఎం వైఎస్.జగన్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలన్న జగన్ డిమాండ్ పరిపాలనపై ఆయనకు గల అవగాహనను తెలియజేస్తోందని టిడిపి నాయకులు అన్నారు.

CHANGE OF NAME

My Old Name is **TATUTHURI SITA RAMA LAKSHMI.** My New and changed name is **MEDASANI SITA RAMA LAKSHMI** since today onwards. Iam calling as **MEDASANI SITA RAMA LAKSHMI.**

MEDASANI SITA RAMA LAKSHMI
D.No. 3-11, Valluru
Kapileswarapuram Mandal
Dr. B.R.Ambedkar Konaseema Dist.,
Cell: 96031 03405

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
దావా నెం. 54/2023

Between:
అడబాల సూర్యనారాయణ -వాది
మరియు
దుగ్గిరాల వీరన్నబాబు -ప్రతివాది

దావా సమను

To:
శ్రీ దుగ్గిరాల వీరన్నబాబు, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు 50 సం॥లు, హిందువు, వ్యాపారం, డోర్ నెం. 20-4-7, బోడావారి వీధి, మండపేట పట్టణం మరియు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది అడబాల సూర్యనారాయణ తనకు రావలసిన ప్రామిశరీ నోటు తేదీ ది. 8-4-2021 నందలి అసలు రూ. 25,00,000/- (అక్షరాల ఇరువది అయిదు లక్షలు రూపాయలు మాత్రం) మరియు వడ్డీ దివి. 29-10-23 వరకూ 11,51,250-00 (అక్షరాల పదకొండు లక్షల యాబది ఒక వేయి రెండు వందల ఏబది రూపాయలు మాత్రం) వెరశి మొత్తం రూ. 36,51,250-00 (అక్షరాల ముప్పది ఆరు లక్షల యాబది ఒక వేయి రెండు వందల యాభై రూపాయలు మాత్రం) మీనుండి గానీ, మీ స్థిర చరాస్తుల నుండి గాని వసూలు కొరకు దావా దాఖలు చేసి పై కోర్టు వార్కి డిక్రీ ఇప్పించవలసిందిగా కోరి ప్రార్థిస్తూ దావా దాఖలా చేసి ఉన్నారు. సదరు దావాలో మీ యొక్క ఈ దిగువ షెడ్యూళ్ళు దాఖలా ఆస్తిని తోడజప్తు (Attachment before Judgement) చేయయలసినదిగా కోరుచూ I.A. No. 931/2023 ను కూడా దాఖలా చేయగా శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈదిగువ షెడ్యూళ్ళు దాఖలా ఆస్తి శ్రీ కోర్టు వారు జప్తు చేసియున్నారు. సదరు దావా మరియు I.A. No. 931/2023 నందు ఎన్నిసార్లు మీకు సమన్లు జారీ చేసిననూ మీరు తప్పించుకొని తిరుగుచున్నారు. సదరు దావా మీ యొక్క హాజరు నిమిత్తం దివి. 06-8-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై వాయిదాకు మీరు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని **దివి. 06-8-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు కాబడి, కౌంటరు దాఖలు చేసుకొనవలసినది. అట్లు కాని ఎడల మీకు పరోక్షముగా విచారించి శ్రీ కోర్టు వారు తగిన ఉత్తర్వులు/ ఆర్డర్స్ పాస్ చేయుదురు అని తెలియజేయడమైనది.

మల్లిడి హరినాధరెడ్డి
కె.వి.వి.ఎస్.రామకృష్ణారెడ్డి
రామచంద్రపురం వాది తరుపు న్యాయవాదులు
22-07-2024 రామచంద్రపురం

మహారాజశ్రీ 1వ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 232/2023

Between:
Mada Naga Bheemeswara Rao ***...Petitioner***
AND
Maradapu Manikanta @ manikanta and Others ***...Respondents***

R-1: Maradapu Manikanta Teja @ Manikanta, S/o. Chinna, HIndu, age 22 years, Kummari Veedhi, Mangalavarapupeta, Rajamahendravaram, E.G.Dt., Pin: 533101, (Rider of Motor Cycle bearing Regd. No. AP 05 EK 8489) ***...1st Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 02-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎన్.వెంకటరాజు**
17-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 1557/2019
I.A. 1558/2019 in
O.S. 57/2017

Between:
Sidda Annapurna ***...Petitioner/ Plaintiff***
AND
Badireddy Buli Venkata Dora and Others ***...Respondents/ Defendants***

4: Special Collector, Land Acquisition, Polavaram Irrigation Project, J.N.Road, Rajahmundry.

5: Badireddy Subha Lakshmi, W/o. Rama Krishna, Hindu, aged 58, Property, R/o. Panchayat Office Road, Kolamuru Village, Rajahmundry Rural Mandal.

7: Sidda Kanakaratnam, W/o. Buli Venkanna Dora, Hindu, aged 34, Husband's Protection, R/o. Devipatnam Village & Mandal, E.G.Dt.,
...4, 5, 7 Respondents/ Defendants

పై నెంబరు గ్రంథంలో 4, 5, 7 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంథంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
19-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
దావా నెం. 54/2023
ఐ.ఎ. నెం. 931/2023

Between:
అడబాల సూర్యనారాయణ -వాది
మరియు
దుగ్గిరాల వీరన్నబాబు -ప్రతివాది

దావా సమను

To:
శ్రీ దుగ్గిరాల వీరన్నబాబు, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు 50 సం॥లు, హిందువు, వ్యాపారం, డోర్ నెం. 20-4-7, బోడావారి వీధి, మండపేట పట్టణం మరియు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది అడబాల సూర్యనారాయణ తనకు రావలసిన ప్రామిశరీ నోటు తేదీ ది. 8-4-2021 నందలి అసలు రూ. 25,00,000/- (అక్షరాల ఇరువది అయిదు లక్షలు రూపాయలు మాత్రం) మరియు వడ్డీ దివి. 29-10-23 వరకూ 11,51,250-00 (అక్షరాల పదకొండు లక్షల యాబది ఒక వేయి రెండు వందల ఏబది రూపాయలు మాత్రం) వెరశి మొత్తం రూ. 36,51,250-00 (అక్షరాల ముప్పది ఆరు లక్షల యాబది ఒక వేయి రెండు వందల యాభై రూపాయలు మాత్రం) మీనుండి గానీ, మీ స్థిర చరాస్తుల నుండి గాని వసూలు కొరకు దావా దాఖలు చేసి పై కోర్టు వార్కి డిక్రీ ఇప్పించవలసిందిగా కోరి ప్రార్థిస్తూ దావా దాఖలా చేసి ఉన్నారు. సదరు దావాలో మీ యొక్క ఈ దిగువ షెడ్యూళ్ళు దాఖలా ఆస్తిని తోడజప్తు (Attachment before Judgement) చేయయలసినదిగా కోరుచూ I.A. No. 931/2023 ను కూడా దాఖలా చేయగా శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈదిగువ షెడ్యూళ్ళు దాఖలా ఆస్తి శ్రీ కోర్టు వారు జప్తు చేసియున్నారు. సదరు దావా మరియు I.A. No. 931/2023 నందు ఎన్నిసార్లు మీకు సమన్లు జారీ చేసిననూ మీరు తప్పించుకొని తిరుగుచున్నారు. సదరు దావా మీ యొక్క హాజరు నిమిత్తం దివి. 06-8-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై వాయిదాకు మీరు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని **దివి. 06-8-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు కాబడి, కౌంటరు దాఖలు చేసుకొనవలసినది. అట్లు కాని ఎడల మీకు పరోక్షముగా విచారించి శ్రీ కోర్టు వారు తగిన ఉత్తర్వులు/ ఆర్డర్స్ పాస్ చేయుదురు అని తెలియజేయడమైనది.

షెడ్యూళ్ళు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట పట్టణంలోని మరియు మండపేట రిజిష్టర్డు ఆఫీసు పరిధిలోని ఆర్.ఎస్. నెం. 95, పూరా య. 4-05 సెంట్లలో ఉత్తరం వైపు య. 1.40 సెంట్లుకు, హె. 0.566లుకు హద్దులు.
తూర్పు: చల్లా వెంకన్న గారి భూమి.
ఉత్తరం: పుత్సకాయల వీర్రాజు గారి భూమి.
పడమర: పుంత.
దక్షిణం: ఈ ప్రతివాది భూమి.

పై సరిహద్దుల మధ్యస్తమైన య. *1-40* సెంట్లు భూమి మరియు అందలి చెట్లు, చేమలు, పంటలు వగైరా మరియు నీరు మరియు దారి మార్గము ఇతర అన్ని ఈజిమెంటు హక్కులతో సర్వం సహా జప్తు కాబడును.

వాది అంచనా విలువ: రూ. 40,00,000/-

మల్లిడి హరినాధరెడ్డి
రామచంద్రపురం వాది తరుపు న్యాయవాదులు
22-07-2024 రామచంద్రపురం